'సంపూర్ణత' సంవత్సరము 22.09.2014

# సంపూర్ణ పవిత్రత - 4

**1. స్వమానము** – నేను పరమ పవిత్ర ఫరిశ్తాను.

– ఫరిశ్తానైన నేను పవిత్ర ధర్మ స్థాపన కోసం బాబాతో కలిసి ఈ భువిపై అవతరించాను... కలియుగ అపవిత్రత నన్ను తాకలేదు... విశ్వంలోని సర్వాత్మలకు నేను పవిత్రతను దానం చెయ్యాలి...

**2. యోగాభ్యాసం** –

1. నా సంపూర్ణ ఫరిశ్తా స్వరూపము నా ఎదురుగా నిల్చుని ఉంది... దానినుండి నలువైపులకు లైట్–మైట్ కిరణాలు వ్యాపిస్తున్నాయి... ఆ సంపూర్ణ ఫరిశ్తా స్వరూపము నెమ్మది నెమ్మదిగా నడుచుకుంటూ నా దగ్గరకు వచ్చి నాలో కలిసిపోయింది...
2. పవిత్ర ఫరిశ్తానైన నేను అంతరిక్షంలో నిల్చుని పూర్తి విశ్వంనుండి అపవిత్రతా అంధకారమును దూరం చేస్తున్నాను... సర్వాత్మలు పవిత్రంగా అవుతూ ఉన్నాయి...
3. సంపూర్ణ ఫరిశ్తా అయిన బ్రహ్మాబాబా వారి బాహువులను చాచి నన్ను వతనంలోకి పిలుస్తున్నారు... పరమ పవిత్ర ఫరిశ్తానైన నేను వతనానికి చేరుకున్నాను... బాబా, తమ పావన దృష్టితో నన్ను తరింపజేస్తున్నారు... ప్రకృతి యొక్క పంచ తత్వాలను దేవతల రూపంలో ఇమర్జ్ చేసుకున్నారు బాబా... బాబాతో కలిసి నేను కూడా వారికి పవిత్ర ప్రకంపనాలను ఇచ్చి పావనంగా చేస్తున్నాను... తర్వాత బాబా నన్ను వతనం యొక్క షికారుకు తీసుకువెళ్ళారు...

**3. ధారణ - సంపూర్ణ నిర్వికారితనము**

– ఒక్క బాబా తప్ప మరెవ్వరూ గుర్తుకు రాకూడదు.

**4. చింతన** - సంపూర్ణ నిర్వికారి ఆత్మల లక్షణాలు ఏమిటి? ఒక శబ్దచిత్రాన్ని వ్రాయండి.

ఉదా: – వ్యర్థము నుండి ముక్తులై ఉంటారు

– దేహము, దైహిక సంబంధాలు మరియు దైహిక పదార్థాల ఆకర్షణ నుండి ముక్తులై ఉంటారు

– ఈర్ష్య, ద్వేషము, వైరము మరియు అసహ్యపు భావనలనుండి ముక్తులై ఉంటారు ... మొ॥నవి.

**5. తపస్వీల కొరకు** –

1. ఒకవేళ సంపూర్ణ పవిత్రతను ధారణ చెయ్యడంలో ఏమైనా సంఘర్షణ కలుగుతుంటే ఆశను మాత్రం విడవకండి. ప్రతి కల్పము వికారాలపై విజయాన్ని పొందింది మనమే. ఇప్పుడు కూడా మనమే విజయులము. భగవంతుని ఆశీర్వాద హస్తము మన శిరస్సుపై ఉంది.
2. ఓ జితేంద్ర! కేవలం క్షణకాలిక ఇంద్రియ సుఖాల కోసం 21 జన్మల సుఖశాంతుల రాజ్యాన్ని పోగొట్టుకోవాలనుందా? సత్యయుగ సుఖము ముందు ఇది కేవలం కాకి రెట్టతో సమానమే కదా! గుర్తుంచుకోండి, 5 నిమిషాల మీ కామాంధత మీ పూర్తి 5000 సంవత్సరాలను అంధకారమయం చేసేస్తుంది.